

దివ్యాంగుడు విష్ణుకు ల్యాప్‌ట్యాప్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి

## అంగ వైకల్యం ప్రతిభకు అడ్డురాదు

- గుత్తా మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుడికి ల్యాప్‌ట్యాప్ అందజేత

దేవరకొండ, నవంబర్ 18: అంగ వైకల్యం ప్రతిభకు అడ్డురాదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే దివ్యాంగుడు విష్ణుకు గుత్తా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అమిత్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌తో కలిసి శనివారం ల్యాప్ ట్యాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని నసర్లపల్లికి చెందిన విష్ణు సోషల్ మీడియాలో ప్రభుత్వం అం దించే పథకాలను ప్రజలకు చేరవేయడంలో దిట్ట అని అన్నారు. ఇలాంటి వారు సమాజానికి ఎంతో అవసరమని చెప్పారు. గ్రామస్తులు గుత్తా అమిత్‌రెడ్డి, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



దేవరకొండలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

## రైతుల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 18: రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. శనివారం శనివారం పట్టణంలోని 7వ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం మహిళలకు అందించే సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన కృష్ణాజలాలను అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న ప్రభుత్వానికి ప్రలు బ్రహ్మరథం పడుతున్నారని ఆమె చెప్పారు. మూడో సారి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకంతో రూ.3వేలు, గ్యాస్ సిలెండర్ రూ.400కే అందించనున్నట్లు శ్యామల తెలిపారు. తెల్లకార్డు వున్న 93 లక్షల కుటుంబాలకు రూ. 5లక్షల బీమా వర్తింప చేయనున్నటు ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గంలో నాలుగోసారి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చేరిపల్లి జయలక్ష్మీ, పొట్ట మధు, యాదమ్మ, బాబ, జమిర్, తౌఫిక్, ఇలియాస్, అశోక్, చిత్రం ప్రదీప్, జయప్రకాశ్‌నారాయణ మహిళలు తదితరులున్నారు.

## బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు

డిండి, నవంబర్ 18: బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివించారు. అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయమ్మాకాశయ్య, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరావు నాయకులు రాఘవాచారి, భగవంతరావు, గిరమోని శ్రీనివాసులు, కాశన్న, కలీం, జూలూరి వెంకటేష్, మాధవ్‌గౌడ్, విజయ్, జయవర్ధన్, ఈశ్వర్ పాల్గొన్నారు.



డిండిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, నాయకులు

# సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష

- అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- హరితహారంతో ఎటుచూసినా పచ్చదనమే
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



తీదేడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, పక్కన బీఆర్ఎస్ నాయకులు

మాల్,నవంబర్ 18: తెలంగాణకు సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం చింతలపల్లి మండలంలోని తీదేడు, దేన్యా తండా, నెల్వలపల్లి, తిర్మలాపురం, ఉప్పరపల్లి, బాద్యతండా, ఉమంతల పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామాలు, పట్టణాలు, తండాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. 3 గంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎస్తరా.. నాణ్యమైన 24 గంటల కరెంట్ అందించే బీఆర్ఎస్ పార్టీకి ఓటు ఎస్తరా.. ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే భగీరథ నీళ్లు, గల్లీగల్లీకి సీసీ రోడ్లు, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరాయని తెలిపారు. రాష్ట్రంలో హరితహారంతో ఎటుచూసినా పచ్చదనం కనిపిస్తుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. మరోసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేస్తానన, కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, వర్ధ్య రమేష్ నాయక్, కేతావత్ బిల్యా నాయక్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణా ప్రవీణ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌ను వీడి.. బీఆర్ఎస్‌లోకి చేరిక

చందంపేట: మండలంలోని పోల్యానాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇస్లావత్ గోర్యానాయక్ శనివారం కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే రవీంద్రమార్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధిని కొనసాగించేందుకు తనకు ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, ఉపాధ్యక్షులు ముత్యాల సర్వయ్య, యాసాని రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

### మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం

పెద్దఅడిశర్లపల్లి : రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పీఏపల్లి మండల కేంద్రానికి చెందిన కుంటి గొర్ల హరికృష్ణయాదవ్‌తో పాటు మరో పదిమంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి దేవరకొండ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ నాయకులు తేర భాస్కర్‌రెడ్డి, మణిపాల్‌రెడ్డి, మహేందర్, బొలిగొర్ల కొండల్, ధర్మపురం శ్రీనివాసులు, గొర్ల వెంకటయ్య, శ్రీనివాస్, చల్లకృష్ణ, బొలిగొర్ల రామయ్య, అన్వేష్, అనిల్, కృష్ణయ్య, నాగేంద్రబాబు, జగదీశ్, సుధాకర్ పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

దేవరకొండ: ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చెప్పారు. శనివారం పట్టణంలోని 18 వార్డులోని 50కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి ఆధ్వర్యంలో చేరారు. గుమాస్తాల సంఘం నాయకులు, కార్మికులు బీఆర్ఎస్‌కి మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, వైస్ చైర్మెన్ రహత్ అలీ, కౌన్సిలర్ అంజిగౌడ్, నీల రవీకుమార్ తదితరులున్నారు.



చందంపేటలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నెల్వలపల్లిలో ప్రచారానికి హాజరైన ప్రజలు



పెద్దఅడిశర్లపల్లిలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

### అన్ని రంగాల్లో అభివృద్ధి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ: బీఆర్ఎస్ హయాంలోనే పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 9, 18వ వార్డులోల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటిని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారరిందని పేర్కొన్నారు. పట్టణంలో సీసీ రోడ్లు అద్దంలా వేసుకున్నామన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని అండగా ఉండి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గత పాలనలో తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్లపైకు వచ్చేవారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలించే రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు. దేవరకొండ ఖిల్లాలో రూ.5కోట్ల నిధులచే సుందరమైన పార్కును ఏర్పాటు చేసుకోనున్నట్లు ఆయన తెలిపారు. హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్‌అలీ, మాజీ ఎంపీపీ ము త్యాల సర్వయ్య, కౌన్సిలర్లు వీరమోని అంజిగౌడ్, మహ్మద్ రైస్, జయప్రకాశ్‌నారాయణ, ఉమామహేశ్వర్, గాజుల రాజేశ్, ముత్యాలరవి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్